రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం : కె. రామాచారి

గానం :

# 50. నీ మది పాడిన

ప॥ అతడు : నీ మది పాడిన తీయని పాటకు

పులకించెను నా హృదయం

ఆమె : ఆమనిలో దరిజేరిన తుమ్మెద

పలికించినదీ గానం

చ॥1 ఆమె : వలపై సాగే కన్నె వాగులో

కలకల నవ్వెను కోరికలే

అతడు : కోరిన కన్నెను చూసియాడు

రాయంచలు కావే తారాకాంతులు

చ॥2 అతడు : కలల కడలిలో ప్రణయనావలో

పయనింతము ఏకాంత సీమకు

ఆమె : ఏకాంతములో పూలడోల

లాలింతము అలిగిన మన్మథమూర్తిని

ఇద్దరు : ఇరువుర మొకటై జీవితమంతా

నిలిచిపోద మిలాగే